# ప్రశ్నార్థకం




ఆకెళ్ళ శివప్రసాద్

"మనుష్యులు ప్రపంచంలో డబ్బుని ఎందుకు సంపాదిస్తారు?" సూటిగా కళ్ళలోకి చూస్తూ అడిగింది చిన్నారి. చిన్నారంటే మామేనత్త గారి అమ్మాయి. ఇద్దరు పిల్లలతల్లి. ఏదో ప్రైవేట్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తోంది. నాలుగంకెల జీతం సంపాదిస్తోంది. అలాంటి మనిషి, అమాయికంగా డబ్బు ఎందుకు సంపాదిస్తారు అని అడుగుతోందేమిటి?

ఇదే ప్రశ్నని దాదాపు ఆరేళ్ళ క్రితం అడిగింది. అప్పుడున్న అమాయకత్వం ఇప్పుడు లేదు. ఈ ఆరేళ్ళలో ఆమె ప్రపంచాన్ని చాలా చదివే ఉంటుంది. మళ్ళీ అదే ప్రశ్నని అదే మనిషిని అడగడంలో అర్థం ఏమిటి?

"చెప్పవోయ్... కుర్రవేదాంతి..." గదమాయిస్తున్నట్టుగా అంది. చిన్నారి నిజానికి నాకన్నా వయస్సులో పెద్ద. ఇద్దరికి కనీసం పదేళ్ళ తేడా వుంటుంది. నేను అడపాదడపా రాసే రచనలని ఎక్కడైనా చదివితే నిష్కర్షగా విమర్శిస్తుంటుంది... ఎందుకేమిటి?... హాయిగా మేడలు కట్టుకోవడానికి, కార్లలో తిరగడానికి, ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో పార్టీలివ్వడానికి, పిసరంత నలతగా అనిపిస్తే ఇంద్రభవనం లాంటి ఆస్పత్రిలో స్పెష

లిస్ట్ డాక్టర్ల వైద్యం చేయించుకోవడానికి, విమానాలు ఎక్కి విహారయాత్రలు చేయడానికి... ఆఁ... అసలు విషయం మర్చిపోయాను... నీలాంటి ఆడవాళ్లు రిచ్‌గా బ్యూటీ పార్లర్లని పోషించడానికి... ఓపిక ఉంటే ఒంటి నిండా నగలు తగిలించుకోవడానికి... జడలు కత్తిరించుకుని మురిసిపోవడానికి... దానికీ దీనికి అని ఏముంది?... స్వర్గసుఖాలు అనుభవించడానికి...'' నవ్వేస్తూ, ఆరేళ్ళ క్రితం ఆమె మొదటిసారిగా అడిగినప్పుడు వేళాకోళం చేస్తూ ఇచ్చిన జవాబునే అటుఇటుగా అమాయకంగా తలూపిన చిన్నారి—

ఇప్పుడు ఏదో గ్రహించినట్టు మూతి ముడుచుకుని,

రెండుక్షణాలు గంభీరంగా అయిపోయి—

''స్వర్గసుఖాలు నిజంగా అనుభవిస్తున్నారంటావా?'' ఇది వరకు నా జవాబు విని పూరుకుందే తప్ప, ఏమీ మాట్లాడలేదు. గొలుసులా మరో ప్రశ్నలేదు. వెంటనే జవాబు చెప్పలేకపోయాను. ఏదో చెప్పబోయి తడబడ్డాను. కొంత సమయానికి తేరుకుని—

''స్వర్గం, నరకం మనం అనుకోవడంలో ఉంది... వాటికి ఈ ఆకారమే ఉండాలి, ఈ ప్రాకారమే ఉండాలన్నా రూలేమీలేదు...'' అన్నాను. ''అదిగో మాట దాటించేస్తున్నావ్... విషయం చెప్పకుండా...'' ''దాటించడం కాదు... పెద్దపెద్దవాళ్ళే ఆ మాట అంటున్నారు. ఓ సారి ఓ సభలో...'' ఏదో చెప్పబోతుంటే—

''వద్దు... రిఫరెన్సులు వద్దు... ఒకదాంట్లోంచి మరో విషయంలోకి వెళ్ళి, అసలు విషయం మర్చిపోతామ్...'' అంది నవ్వేస్తూ.

''సుబ్బరంగా సుబ్బారాయుడు పెళ్లికి వచ్చి లక్షణంగా పులిహోర, బూరెలు లాగించి గురకలుపెట్టి నిద్రపోతున్న వాళ్ళని చూడు'' అటు వైపుగా చూస్తూ అన్నాను. కళ్యాణమండపానికి అటువైపు కొంతమంది కునుకుతీస్తున్నారు.



ఒక పోలీసు : (మరొక పోలీసుతో) మన గజ దొంగ గంగలుగాడు పెళ్ళి శుభలేఖలో కానుకలు స్వీకరించబడవు అని వుంటే ఫ్రీగా మెక్కొచ్చని భోజనాలకి వెళ్ళా...
రెండవ పోలీసు : అంటే ఫ్రీగా వస్తుందని బాగా లాగించావా ఏం?
మొదటి పోలీసు : లాగించాగానీ ఎవరో నా జేబులో డబ్బులు కొట్టేశారు.

''విషయం మార్చడంలేదు... ఆ నిద్రలో సుఖం, సౌఖ్యం, స్వర్గం ఉన్నాయి...'' అన్నాను.

''అంటే నిద్రమాత్రలు స్వర్గానికి నిచ్చెనలా?'' ఠక్కున అడిగింది. ఇబ్బందిగా మొహం పెట్టాను.

''... అయినా నేనడిగిన ప్రశ్నకి నీ జవాబుకి సంబంధంలేదు...''

''వుందో లేదో భూతద్దం పెట్టి ఎందుకు వెతకడం కానీ... హాయ్ మనం నడుంవాలిస్తే బావుంటుంది'' అన్నాను.

''ఈ మడత కుర్చీలో నడుంవాల్చు...'' అని తనులేచింది. నేను కూర్చున్నాకా—

''తమాషాగా అడిగాను అనుకుంటున్నావా?... కాదు.. డ్యామ్ సీరియస్... నిజం శంకరం... ఎందుకు సంపాదిస్తున్నామో తెలుసుకోలేకపోతున్నామ్... ''అంటూ భారంగా చెప్పడం మొదలుపెట్టింది.

★ ★ ★

దాదాపుగా నా గురించి నీకు తెలిసినా, ఈ విషయం తాలూకు నేపథ్యం స్పష్టంగా ఉండడానికి నీకు తెలుసున్నా, కొన్ని విషయాల్ని మళ్ళీ మళ్ళీ చెప్పే అవకాశం ఉంది. మరోలా భావించకు. పెళ్లికాక పూర్వం చాలా మంది అమ్మాయిల్లాగానే నాకు చాలా కలలు ఉండేవి. కళలు ఉండేవి. కమ్మని కలల చాటు నుండి స్వర్గలోకపు రహదారి కన్పించేది. పెళ్ళంటే అదో అద్వితీయమైన అనుభూతి, అనుభవం, చాలాచాలా ఊహించుకున్నాను. అవన్నీ ఇప్పుడు ఏ కరువు పెడ్తే వెరైతనంగా, అసందర్భంగా, అనౌచిత్యంగా అన్పించవచ్చు. కానీ తగిన జ్ఞాపకాల ముత్యాలని ఓ అందమైన 'సరం'లా అల్లుకుంటే ఓదార్పు తాలుకు తీపిస్పర్శ గుండెబరువుకు దింపుతుంది. అలాగని, అప్పటి కొంటె వూహలని వరసగా చెప్పి విసిగించను. సింపుల్‌గా, 'మనసున మనసై' అనుకొనే మనిషి దొరుకుతాడని ఆశించాను. అదృష్టం బావుండి అలాంటి మనిషే దొరికారు. పెళ్ళయింది. కొంతకాలం, కాలం కరుణగానే ఉంది. పిల్లలు పుట్టారు. రెండోది పుట్టిన కొన్నాళ్ళకి ఆర్థిక ఇబ్బందుల 'వాత' పడింది. సంసారం సజావుగా సాగాలంటే ఉద్యోగంలో చేరాలి. ప్రయత్నాలు చేశాను. తెలుసున్నవారి ద్వారా ట్రావెల్ ఏజెన్సీలో ఉద్యోగం దొరికింది. 'ట్రెనీ'గా జాయినయిన నేను అంచెలంచెలుగాసాగి ఎగ్జిక్యూటివ్‌ని అయ్యాను. ఇప్పుడు నెలకి విలాసంగా ఎంతఖర్చు పెట్టినా, ఎంతో కొంత మిగులుతుంది. కాలుతీసి అడుగుపెడ్తే కంపెనీకారు. ఏ అర్ధరాత్రయినా ప్రపంచంలో ఎక్కడఉన్నవారినైనా పలకరించడానికి సెల్యులర్‌ఫోన్, కొత్త చీరలు, పంజాబీ డ్రెస్సులు, నీకు తెలియకకాదూ, నేనూ పంజాబీలు వేసుకుంటున్నాను, మరో 'కంట్రీసైడ్' అమ్మాయిలా కన్పిస్తానేమోనని ఆ మధ్యకాలంలో అలవాటు చేసుకున్నాను. ఆఫీసులో నౌకర్లు. ఇంట్లో అన్ని పనులకి పనివాళ్లు.

ఈ మధ్య మా ఇంటికి రాలేదు కదూ? ఇంతకుముందు వచ్చావనా?... నీ లోకం నీది... ఆఁ.. శ్రీశ్రీ, కృష్ణశాస్త్రి, చలం, తిలక్ పుస్తకాలు ఇంకా నిత్యపారాయణ చేస్తున్నావా?

మీ అమ్మ ఎంత గొడవ చేసేది బడి పుస్తకాలు చదువుకొమ్మని... మధ్యలో డైవర్ట్ అవు

రాధ : ఏమండీ వదినగారూ! ఈ మధ్య మీరు కాస్త లావెక్కినట్లు కనిపిస్తున్నారు?
ఆండాళ్లమ్మ : అవునండీ ! డాక్టర్ గారు నన్ను కొద్ది రోజులపాటు రెస్ట్ తీసుకోమన్నారు. అందుకని మా ఆయన్ని చితకబాదడం మానేశానంతే.

ఎం. గురుమూర్తి
సికింద్రాబాద్



తున్నాను... క్షమించు.. నా గురించి చెప్పాలనుకుని నీ గురించి చెప్తున్నాను... ఆఁ.. ఇంటి వరకు వచ్చాను కదూ?

సొంత డబ్బా కొడుతున్నట్టు అనుకోక పోతే బ్రహ్మాండంగా ఉంటుంది ఇల్లు... అల్ట్రా మోడ్రన్ ఫర్నిచర్, వాషింగ్ మెషిన్, కలర్ టీవీ, వి.సి.ఆర్. సమస్తం ఉన్నాయి... పది మంది ఒక్కసారి కూర్చుని తినేందుకు వీలుగా వ్యూర్ డేక్‌తో చేయించిన డైనింగ్ టేబుల్ ఉంది. ఇవన్నీ ఇప్పుడు అందరి ఇళ్ళల్లో ఉంటున్నాయ్.. వాల్ పెయింటింగ్స్ కళ్ళు చెదిరేలా ఉంటాయ్... ఎం.ఎఫ్.హుస్సేన్, సతీష్ గుజ్రాల్ లాంటి వాళ్ళు సిటీలో ఎగ్జిబిషన్‌ని పెట్టినప్పుడు వాళ్ళ ఆటోగ్రాఫ్‌లు తీసుకుని మరీ కొన్నాను... ఇహ సంగీతం అంటావా?... పూర్వజన్మ సుకృతంతో కృతుల వరకు నేర్చుకున్నాను.. ఇండియన్ మ్యూజిక్ క్యాసెట్స్, వెస్టన్ మ్యూజిక్ క్యాసెట్స్ వందల కొద్దీ ఉన్నాయ్... పిల్లలంటావా? ఇద్దరు చురుకైన వాళ్ళే... నాకన్నా మంచి పొజిషన్‌లో ఖచ్చితంగా ఉంటారన్న నమ్మకం ఉంది... ఇహ ఆయన గురించి చెప్పవలసిన అవసరమే లేదు... జీవితపు ప్రతి అడుగులో ఆయన ప్రోత్సాహం ఉంది...

★ ★ ★

అప్పటిదాకా ఓపిగ్గా విన్న నేను క్యాజువల్‌గా —

'అన్నీ బాగానే ఉన్నాయంటూ బెంగ ఎందుకు పడ్తున్నావ్..?'

ట్రాన్స్‌లో చెప్తున్నట్టుగా ఉన్న చిన్నారి నా మాటలకి కాస్త విసుగ్గా చూసింది.

రెండు నిముషాలు ఏదో ఆలోచిస్తున్నట్టుగా ఉంది.

పెళ్ళి పందిరిలో ఎవరి మాటలో వినిపిస్తున్నాయ్.

'నిద్రరాని రాతిరి భయపెడ్తోంది శంకరం...' కంఠంలో వొణుకు. కళ్ళల్లో నీరు కదిలింది. మొహంలో కరుణ. జాలి. ప్రశాంత తటాకంలోని గంభీరతని చిన్నరాయి వచ్చి చదరకొట్టినట్టయింది.

'నిద్ర రాని రాతిరా?'

'డబ్బు అన్ని రకాల సౌకర్యాల్ని, అద్భుతమైన పదార్థాలని ఇస్తుందేమో కానీ కంటికి నిద్ర ఇవ్వడంలేదు...' నిట్టూర్పు నిడుస్తూ అంది. నిద్రమాత్రలు అందామనిపించింది. ఎందుకో అనలేకపోయాను.

'నీకు ఇంకో విషయం తెలుసా?'

ఏమిటన్నట్టు చూశాను.

'చరిత్రలో బాధలకి తట్టుకోలేక మగవాళ్ళు తాగుబోతులయ్యారంటారు... మన కుటుంబాలలో అయితే ఎవరో కొందరు మగవాళ్ళని మినహాయిస్తారంటారు... ఆడవాళ్ళు అయితే మాట వరసకైనా ఆ మాట ఎత్తరు... కానీ నా బలహీనతలలో అదీ ఉంది...' నావైపు చూడలేనట్టు తలదించుకుంది. వొంచిన తల ఎత్తకుండా మెల్లగా అంది—

'ఆ అలవాటు ఇప్పుడు రోటీన్ అయిపోయింది... మొదట్లో మత్తులో నిద్ర తొందరగా వస్తుందని ఆశపడేదాన్ని... ఇప్పుడు మామూలుగా అయిపోయింది..'

'ట్రాంక్విలైజర్స్...' తడబడ్డాను.

'ఒకటితో మొదలై, రెండుగా మారి, ఇప్పుడు మూడు మాత్రలు వేసుకోవాల్సి వస్తోంది... అయినా నిద్ర రావడంలేదు... రాత్రి గదిలో డెమీలైట్... అది భయపడ్తోంది..' చెప్పాలనుకున్నది చెప్పలేనట్టుగా నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయింది.

'ఎవరైనా సైక్రియాటిస్ట్‌ని కలిస్తే...'

'... ఇప్పటి దాకా వెళ్ళలేదు... ప్రత్యేకంగా వెళ్ళే తీరిక దొరకడం లేదు..' హడావిడిగా కరిగిపోతున్న రోజు గురించి, బిజీ లైఫ్ గురించి క్లుప్తంగా చెప్పింది.

'... భయమంటే... అదే స్థితి... ఒంటరితనం... దిగులు... మనం మన జీవితాలు జీవించడంలేదనిపిస్తోంది... ఎంత సంపాదించినా అభద్రతా భావం చుట్టుముట్టి ఎందుకు సంపాదిస్తున్నామో అనిపిస్తోంది... ఎందుకింత శ్రమ అనిపించినమరుక్షణం ఉద్యోగం మానేసి బ్రతకగలమా? అనే భావం ఆందోళనకి గురి చేస్తోంది... నౌకర్లు, హోదా, ఉద్యోగం, జీతం, పరువు, జనానికి సంబంధించినవే అయినా అపరిచితంగా అనిపిస్తున్నాయ్... భ్రమలో జీవితం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఎన్ని సార్లు నన్ను నేను ప్రశ్నించుకున్నా ప్రపంచంలో మనుషులు డబ్బులు ఎందుకు సంపాదిస్తారన్న ప్రశ్నకు సరైన సమాధానం దొరకడం లేదు... నీకు తెలిస్తే చెప్పవూ?...' కళ్ళలో నీళ్ళతో అడిగింది.

నిజంగా —సీరియస్‌గా ఆలోచించవలసిన ప్రశ్నే—

ప్రపంచంలో మనుషులు ఎందుకు డబ్బు సంపాదిస్తున్నారు?

★



రైల్వే ఎంక్వయిరీలు ఓ ప్రయాణీకుడు అడిగాడు. "ఫలానా ఎక్స్‌ప్రెస్ ఆలస్యంగా వస్తుందని ఎనౌన్స్ చేశారు. ఎంత ఆలస్యంగా వస్తుంది?"

ఆ ఇంకెంతంటే అయితేగియితే రెండు మూడు వారాలు పట్టొచ్చు అంతే —

వి.గిరిధర్
సికింద్రాబాద్.



రామనాథం : ఎవడో నా పర్సు కొట్టేశాడండీ.
ఎస్సై : పర్సులో ఎంతుందీ?
రామనాథం : అసలు డబ్బుల్లేవండీ
ఎస్సై : డబ్బుల్లేకపోతే కంప్లైంట్ ఎందుకిస్తున్నావ్?
రామనాథం : మరి ఆ పర్సు ఖరీదు వెయ్యి రూపాయలండీ బాబూ.
ఎస్సై : ఆఁ...